# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి
- అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం

2 లో...





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 23 | మార్చి | 2026 ◆ పేజీలు : 5



# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ లో విలేకరుల సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మాది పీపుల్స్ బడ్జెట్. సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే సంఖ్యలు ఇవి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం, ఈ రాష్ట్రంలో జీవించడం మా భాగ్యం అన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తుంది. బిడ్డ పుట్టినప్పటినుంచి చనిపోయే పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి ఏదో రకంగా ఒక ప్రభుత్వ పథకం దేశంలో ఎక్కడా లేని రీతిలో ఈ రాష్ట్రంలో అందుతుంది అన్నారు.కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం. సిపెక్ సర్వే ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా బీమా పథకం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.మన పిల్లలే రేపటి సంపద, భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో

మిగతా 2 లో...



# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి
- డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ
- మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మధిర, ప్రజాజ్యోతి:** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ

మిగతా 2 లో...

# విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు అందుకున్న పెనుబల్లి యువకుడు

**సత్తుపల్లి మార్చి22(ప్రజా జ్యోతి )** పెనుబల్లి మండలానికి చెందిన బర్మావత్ మోతి కుమార్ (సన్ ఆఫ్ రంజా )అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకొని విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. పర్వత అధిరోహణలో తన ప్రతిభను నిరూపిస్తూ దక్షిణాఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, రష్యాలోని మౌంట్ ఎల్బ్రాస్ వంటి ప్రముఖ శిఖరాలను విజయవంతంగా అధిరోహించినందుకు ఆయనకు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు ప్రదానం చేయబడింది. ఈ అవార్డు కార్యక్రమం విశాఖ పట్నంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ




పట్నం సిటీ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రతా బగ్చి (ఐపిఎస్ ), అలాగే రవిశంకర్ మలిశెట్టి (ఐఆర్ ఎస్), సినీ నటుడు రాజు కనకాల, డా. సత్య వోలు రాంబాబు (ఫౌండర్ అండ్ సిఈఓ, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్),

మిగతా 2 లో...

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన

# ప్రారంభమైన పారిశుధ్య పనులు

- కందుకూరులో ప్రజా పాలన లో పరిశుభ్రతకు పెద్ద పీట

**వేంసూర్ మార్చి 22 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో ఇటీవల ప్రజా జ్యోతి ప్రచురించిన కథనానికి మంచి స్పందన లభించింది పరిశుభ్రత సరిగ్గా లేదంటూ పారిశుధ్య పనులు మెరుగు కావాలంటూ డ్రైనేజీ పారుదల లేదంటూ అవి మంచినీటిలో కలుస్తుందంటు ప్రజా జ్యోతి ప్రచురించిన విషయం తెలిసిందే దానికి స్పందించిన అధికారులు మరియు

ప్రజాజ్యోతి ఎఫెక్ట్



మిగతా 2 లో...

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి...)

ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందుబాటులోకి తీసుకువచ్చా. ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు రాగి జావ మూడు రోజులపాటు మన బిడ్డలకు పాలు అందిస్తామన్నారు.మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే దేహదారుఢ్యం కావాలి అందుకు పౌష్టిక ఆహారం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.ఎదిగే పిల్లలకు బలమైన ఆహారం ఇస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు.యుక్త వయసులో తమ కెరీర్ కు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం.మన పిల్లల పట్ల మానవీయ కోణంతోపాటు మన మానవ వనరులను సాన పట్టి వజ్రాలుగా మార్చేందుకు ఈ పథకాలు తీసుకొచ్చామన్నారు.విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీష్ మీడియాని ప్రోత్సహిస్తున్నాం,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడం, డైట్ చార్జీలు పెంచడం, ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్,అల్పాహారం భోజనం డ్రెస్ పుస్తకాలు అన్ని ఉచితంగా అందిస్తూ వారు చదువుకున్నంత కాలం ఉచితంగా చదివించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం, ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 చొప్పున మంజూరు చేస్తున్నాం.రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దనేదే మా ప్రభుత్వ లక్ష్యం.ఎంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా బిల్లులు చెల్లిస్తాం.పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తాం.రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఈ ప్రభుత్వం మమ్ములను జాగ్రత్తగా చూసుకుంటున్న భరోసా కల్పించాం.ఈ ప్రభుత్వం ఉద్యోగులను బాగా చూసుకుంటుంది.ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈ తరహా పథకం తీసుకొచ్చాం.ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా .

60 సంవత్సరాల వరకు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం.రాష్ట్రంలో అనేక రంగాలకు రాయితీలు కల్పిస్తున్నాం వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేసాం. 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా జమ చేస్తాం.ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం,ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. ఇంటర్ తర్వాత అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు 2000 రూపాయల స్కాలర్షిప్ అందించబోతున్నాం,విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్. మన మానవ వనరులకు విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది. మన యువతకు ఆయా దేశాల భాష నేర్పడమే కాదు, అక్కడి రాయబార సంస్థలతో మాట్లాడి పాస్పోర్ట్ వీసా వంటివి టామ్ కామ్ ద్వారా సమన్వయం చేస్తున్నాం.హాస్టల్లో వైద్యానికి కొరత లేదు 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందుతుంది.ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం.

ఇప్పటివరకు 30 వేల మల్టీ స్పెషాలిటీ వసతి కలిగిన బెడ్స్ ఉన్నాయి. మొత్తంగా 44,029 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బెడ్స్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి.12,720 బెడ్స్ సెకండరీ స్థాయి హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. టిమ్స్, నిమ్స్, తో పాటు ఉస్మానియా కొత్త బిల్డింగ్,సనత్ నగర్, ఎల్బీ నగర్ వంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ కొరితన అందుబాటులోకి తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వైద్య సదుపాయాలు ఉచితంగా రాష్ట్ర ప్రజలకు అందించనున్నాం.

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి మోడల్ ద్వారా 13,500 కోట్లు జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చాం.క్యూర్ ద్వారా అవుటర్ రింగ్ రోడ్డు లోపల సర్వీస్ సెంటర్ అభివృద్ధి చేస్తున్నాం, ప్యూర్ లో ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకు ఫార్మా, అగ్రి, హౌసింగ్, హెల్త్ పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం, రేర్ లో గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే ధాన్యం, పప్పులకు విలువను పెంచే పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నాం.

యూపీఏ ప్రభుత్వం హయాంలో గిరిజనులకు సాగు భూములపై హక్కులు కల్పించాం.రాష్ట్రంలో వారి భూములు సాగులోకి తెచ్చేందుకు గిరిజనుల భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు 100% సబ్సిడీతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువచ్చాం.6.70 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురాబోతున్నాం. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతాం.సన్నధాన్యం సాగుచేసిన రైతులకు బోనస్ రూపంలో రెండు సీజన్లో ఒక్కో ఎకరాకు 25 వేలు జమ అయ్యాయి.

వ్యవసాయ పంపు సెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14 వేల కోట్లు రైతుల పక్షాన ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. రాష్ట్రంలో 29 లక్షల పంపు సెట్ల ద్వారా రైతులు ఉచితంగా విద్యుత్ సౌకర్యం పొందుతున్నారు.మన యూనివర్సిటీలను ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్లేందుకు,హార్వర్డ్ , స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలకు టీటుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తుంది. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు,చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 400 కోట్లు కేటాయించాం. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి అభివృద్ధికి 1000 కోట్లు ఖర్చు చేస్తామంటే హాస్యాస్పదంగా భావించారు కానీ నేడు బడ్జెట్లో కేటాయించి చూపం. చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి గత బడ్జెట్లో 500 కోట్లు కేటాయిస్తే 100 కోట్లు మాత్రమే వారు ఖర్చు చేశారు మిగిలిన 400 కోట్లు ఈ సంవత్సరం వారికే కేటాయించాం.

మిగిలిన అన్ని యూనివర్సిటీలకు అదే స్థాయిలో నిధులు ఖర్చు చేయబోతున్నాం.యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకానికి 6000 కోట్లు కేటాయించాము చరిత్రలో మొదటిసారి గోదావరి పుష్కరాలకు 440 కోట్లు కేటాయించాం. క్యాబినెట్ సబ్ కమిటీ వేసి పనులు ప్రారంభించాం. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నాం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కప్పు పేదలకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రాష్ట్రంలోని మహిళలు ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యంవారి తరఫున ప్రభుత్వం ఆర్టీసీకి విద్యుత్ సంస్థలకు ప్రతినెల బిల్లులు చెల్లిస్తుంది.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా పేదలకు ఆర్థికంగా సహాయపడుతున్నాం.సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాం.

ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేస్తాం. ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయి కుమార్,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, కాపా మురళి కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాల గంగాధర్ తిలక్,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మూడు ముంతల గంగరాజు యాదవ్,పగడాల మంజుల, బుక్క కృష్ణవేణి,కిలారి అనిల్ కుమార్, గాదెల ఝాన్సీ,శ్రీలత, కాపా సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు అందుకున్న పెనుబల్లి యువకుడు

(మొదటి పేజీ తరువాయి...)

ఎల్.ఎన్. తుమ్మడి రామ్ కుమార్, డా. కిషోర్ కుమార్, కస్టమ్స్ అధికారి సతీష్ సింగ్, రాపర్తి రాజా, కార్తీక్ తదితరులు హాజరై అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు మోతి కుమార్ సాధనను ప్రశంసిస్తూ, యువతకు ఆయన ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఇక ప్రస్తుతం మోతి కుమార్ ప్రపంచంలోని అత్యున్నత శిఖరమైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.ఎవరెస్టు శిఖరంపై భారత జాతీయ జెండాను ఎగరవేయాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మహత్తర లక్ష్య సాధనకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం దాతలు, ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరుతున్నారు.మోతి కుమార్ లక్ష్యం నెరవేరి, ఎవరెస్టు శిఖరంపై జాతీయజెండా ఎగరేయాలని స్థానికులు, అభిమానులు ఆశిస్తున్నారు. ఈ విజయంతో పెనుబల్లి మండలం,ఖమ్మంజిల్లాకు మరింత గౌరవం చేకూరనుంది.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు



(మొదటి పేజీ తరువాయి...)

రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన



(మొదటి పేజీ తరువాయి...)

పంచాయతీ సిబ్బంది ఈరోజు పారిశుద్ధ పనులు మొదలుపెట్టారు గతవారం నుండి పరిశుభ్రతకు సంబందించిన పనులు కందుకూరు గ్రామంలో ప్రారంభమయ్యాయి ముఖ్యంగా పారిశుద్యంలో భాగంగా డ్రైనేజి కోసం చేయవలసిన పనులు చేస్తున్నారు చెత్త లేకుండా గ్రామాల్లో వీధి వీధిన ట్రాక్టర్ సహాయంతో చెత్త ను డ్రంపింగ్ యార్డ్ లో పడేస్తున్నారు ముఖ్యంగా ప్రజా పాలనలో ప్రజలు సమస్య లకు పెద్దపీట వేస్తున్నారు ప్రజా జ్యోతి సమస్యల పై పోరాడటం చాలా ఆనందంగా ఉండంటూ గ్రామస్తులు చెప్పారు

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం ..

**మధిర, ప్రజాజ్యోతి :** అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు, మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు. మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు, కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.



# పూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు

- **సింగరేణి మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం**





**కారేపల్లి,మార్చి 22,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోటమైసమ్మ తల్లి దేవాలయంలో వార్షికముగా నిర్వహించే పవిత్ర బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సాపట్టాభిరామారావు, ఈఓ కే. వేణుగోపాలచారి ఆధ్వర్యంలో ఆలయ పూజారి కొత్తలంక కైలాస శర్మ నేతృత్వంలో ఆదివారం ప్రాత:కాల మండప పూజలు, మహా పుష్పార్చన,మహా పూర్ణాహుతి,పవిత్రరోపనము, జయాది హోమము,అవబృత కలశ మార్జనములువంటి కార్యక్రమాలు బ్రహ్మశ్రీ కొడమంచిలి ఫణి కుమార్ శర్మ బృందంచే ఘనంగా జరిగాయి. సామూహిక కుంకుమ పూజలు,పూర్ణాహుతి కార్యక్రమం కన్నుల పండుగగా జరుగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సింగరేణి మర్చంట్స్ అసోసియేషన్ ఇల్లందు వారిచే మహా అన్నదాని కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.మూడు రోజులపాటు జరిగిన అమ్మవారి పవిత్ర బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,ఆ తల్లి ఆశీస్సులు అనుగ్రహం పొందటం అటు భక్తులకు,పర్సా ట్రస్ట్ చైర్మన్ గా (పరస పట్టాభి రామారావు) తమకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని పట్టాభి, కార్యనిర్వహణ అధికారి కె.వేణుగోపాలాచార్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పరస సాయి,పగడాల మోహన్ కృష్ణ,సింగరేణి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు జుగల్ కిషోర్ ఖండేల్వాల్,సురేష్ తండెల్వాల్,తాటిపల్లి సుబ్బారావు,భువనగిరి రవి,గోపాల్ బట్టడ్, నారాయణదాసు లాహోటి,వినోద్ లాహోటి,శ్రీరంగం సుబ్బారా వు, పసుమర్తి శ్రీనివాస్,అనిల్,కటకం అలేఖ్య,కటకం సత్యేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుడిని అన్నం పౌండేషన్ కు తరలింపు



**ఖమ్మం వైరా మార్చ్ 22 ప్రజా జ్యోతి** వైరా మండల పరిధిలోని స్టేజి పినపాక గ్రామం వద్ద గత కొద్దిరోజులుగా మానసిక స్థితి సరిగా లేకుండా తిరుగుతున్నటువంటి మానసిక దివ్యాంగుడిని ఎస్సై పుష్పాల రామారావు గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు భోజనం పెట్టించి అన్నం ఫౌండేషన్ కు సమాచారం ఇచ్చారు. ఆదివారం అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు కు అప్పగించినారు. మానసిక దివ్యాంగడి యొక్క భాషను బట్టి అతను తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

## కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇంటి సామానులు దగ్ధం





**సత్తుపల్లి మార్చి22(ప్రజా జ్యోతి)**మండల పరిధి లోని బేతుపల్లి ఎస్టి కాలనీలో శనివారం రాత్రి కరెంట్ షార్ట్ సర్క్యూట్ వలన ఇంట్లో సామాను మొత్తం కాలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడం వల్ల ఎటువంటి ప్రాణం నష్టం జరగలేదు. కరెంట్ డిపార్ట్మెంట్ పరిశీలించారు. గ్రామ సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ ( అమ్ములు బాబు ) మాట్లాడుతూ ఎండాకాలం కావడంతో వడ్డంగి అశోక్ శనివారం సాయంత్రం సమయంలో ఇంటి పైన పడుకున్నసమయంలో , ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల సుమారు రూ.. 50 వేల రూపాయల పైనే నష్టం జరిగిందని, అశోక్ చాలా పేదవాడని, కరెంట్ డిపార్ట్మెంట్ వారు, ప్రభుత్వం, ఇంకా ఎవరైనా పెద్ద మనసుతో నా ఆర్థిక పరిస్థితి గమనించి, సహాయ సహకారాలు అందించాలని కోరినారు.

## నాగులవంచ రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు




**చింతకాని మార్చి 23ప్రజా జ్యోతి** రైతువేదికలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో ఏర్పటు చేసిన తెలంగాణ రైతు బరోసా నిధుల విడుదల టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గున్నరు మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ కమిటి చైర్మన్ చింతకాని మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మరియు వ్యవసాయ అధికారులు డి ఎ ఓ డి. పుల్లయ్యఎడిఎ ఎస్. విజయ్ చంద్రఎమ్ఎఓ : ఎస్. మనసాఎఇఒ డి. కళ్యాణి, బి.కార్తిక్ ఈ సందర్బంగా అంబటి మాట్లడుతూ రాష్ట్రం పెద్ద మొత్తంలో ఆర్థిక లోటు ఉన్నపటికీ రైతున్నకు ఆర్థిక బరోసా కోసం ప్రబుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసింది అని .రైతు భరోసా నిధులు రైతులకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడతాయని,రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారువ్యవసాయ అధికారులు మాట్లాడతూ రైతులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు .ఈ సందర్బంగా రైతులు బాణసంచా కాల్చి రైతు భరోసా సంబరాలు నిర్వహించరు ఈ కార్యక్రమంలో జిల్ల అత్మ కమిటి మెంబర్ కొప్పుల గొవిందరావు , మండలంలో వివిద గ్రామల నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

## మార్కెట్ ధర ప్రకారం రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించాలి

- **సిపిఐ నాయకులు బెజవాడ రవి**



**మధిర ప్రజా జ్యోతి** సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీ నందు శనివారం అగ్ని ప్రమా దం సంభవించి రైతుల యొక్క మిర్చి నిలువలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఆరుగాలం పండించి అమ్ముకునేందుకు కోల్డ్ స్టోరేజ్ లో నిలవంచిన మిర్చి నిలువలు అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో రైతన్నల తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యంపై ఉందని ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర ప్రకారం ప్రతి ఒక్క రైతు కు నష్టపరిహారాన్ని చెల్లించాలని సిపిఐ నాయకులు బెజవాడ రవి డిమాండ్ చేస్తున్నారు. అగ్ని ప్రమాదం ఏ కారణం వల్ల జరిగిన సదరు కోల్డ్ స్టోరేజీలో మిర్చి బస్తాలు నిల్వ ఉంచినటువంటి రైతులకు భరోసానిస్తూ రైతులకు నష్టం కలగకుండా రైతులను ప్రభుత్వం ఆదుకొని అండగా ఉండాలని బెజవాడ రవి ఈ సందర్భంగా కోరారు.

## రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరించాలి

- **సిపిఎం డిమాండ్.**



**కారేపల్లి, మార్చి 22, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తోంది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేసింది 2026,27 సంవత్సరానికి అసెంబ్లీలో మూడోసారి ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ 3,24,233 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో శాఖల వారి కేటాయింపులు చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంకెల గారడి తప్ప ప్రజా సంక్షేమానికి ఏమాత్రం చిత్తశుద్ధి కనిపించట్లేదని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు,ఆదివారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు 6 గ్యారెంటీల హామీల అమలకు 50 వేల 713 కోట్ల రూపాయలు ఏమాత్రం సరిపోయేది కాదు తక్షణమే బడ్జెట్ నిసవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు,భానోత్ బన్సీలాల్,దాసరి మల్లయ్య, తేజావత్ చందర్,దాసరి సైదులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు పై చర్యలు తీసుకోవాలి



**నేలకొండపల్లి, మార్చి 22 ప్రజా జ్యోతి:**పాఠశాలలో ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు..ప్రవేట్ విద్యా సంస్థల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యా సంవత్సరం ఇంకా పూర్తి కాకముందే జిల్లాలో కొన్ని ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణ ను ఆరికట్టాలని కోరారు. ఫీజుల వివరాలు పాఠశాల ముందుర బోర్డు ను ఏర్పాటు చేయాలని కోరారు. 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేట్ పాఠశాలల 'పై పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పోరుబాట చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలల తీరు పై జిల్లా కలెక్టర్. జిల్లా విద్యాశాఖాధికారి కి పిర్యాదు 'చేయనున్నట్లు తెలిపారు. వెంటనే ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు

## మృతుడు బాబురావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచులు



**కారేపల్లి, మార్చి 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలో ని పాత కమలాపురం సర్పంచ్ తేజవత్ బాబురావు ఇటీవల గుండెపోటుతో మరణించినాడు. ఆదివారం ఆయన దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి మండల సర్పంచులు హాజరై మృతుడు బాబురావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి సర్పంచుల మండల సంఘం తరఫున 20000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలని ద్రుడ సంకల్పంతో ప్రజల మన్నులతో సర్పంచ్ గా గెలిచినాడు. గెలిచిన అనత కాలానికి మరణించడం చాలా బాధాకరం, మనందరికీ తీరనిలోటని వారు పేర్కొన్నారు. వారి కుటుంబానికి మనందరం తోడుగా ఉండి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి మైక్ సెట్ వితరణ

- రాంకిషోర్ నాయక్



**కారేపల్లి, మార్చి 22, ప్రజా జ్యోతి :**సింగరేణి మండల పరిధిలోని సీతారాం పురం పంచాయితీ అనంతరం తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి ఆదివారం భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన గిరిజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, భూక్య కిషన్ – విజయలక్ష్మి దంపతులు, వారి కుమారులు భూక్య రూపేష్‌నాయక్ లు ఆలయానికి మైక్ సెట్ వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ హారు, వాంకుడొత్ నరేష్ నాయక్, యువకులు సతీష్ , అఖిల్, అనిల్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, 13 సంవత్సరములు మామునూరు ఎంపీటీసీగా, రాజుల దేవర పాడు సర్పంచ్ గా పనిచేసిన వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నూతన కమిటీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించిన సందర్భంగా ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ వెంకటరత్నం, దేవరకొండ చిరంజీవి, దేవరకొండ రవి, దేవరకొండ అనిల్ కుమార్, పగిడిపల్లి ఏసురత్నం, దేవరకొండ భూషణం, నండ్రు రవికుమార్, నండ్రు రాజేష్, నల్లమోతు ప్రభాకర్, దేవరకొండ ప్రసాద్ రావు, సగ్గుర్తి వరుణ్ తదితరులు శాలువాతో సన్మానించారు.

## తపస్కాల కూటములు , బహిరంగ సిలువ మార్గం





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం ఆర్.సి.యం చర్చి నందు విచారణ గురువులు ఫాదర్ నారపోగు ఏసు ఆధ్వర్యంలో ఘనంగా తపస్సు కాలా కూటములు రెండు రోజులు జరుగుతున్నవి, ఈ యొక్క కూటములలో, క్రైస్తవులు వేలాదిగా పాల్గొనేది స్వస్థత ప్రార్ధనలు చేయడం జరిగింది, ఈ యొక్క ప్రార్థన కుడుకలో గ్రామ పెద్దలు ఉపదేశియులు, యూత్ దీక్ష పరులు, మరియ తల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ,ప్రజల కోసం పనిచేసిన వారిని పార్టీ ఎప్పటికీ మర్చిపోదు

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి
- డిప్యూటీ సీఎం భట్టిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన రామ్మూర్తి






**కారేపల్లి, మార్చి 22, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన వారిని గుర్తించి పార్టీ పదవులు ఇచ్చి గౌరవించిందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి అన్నారు. మూడు దశాబ్దాలుగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఇటీవల పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని ఈ నేపథ్యంలోనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ అధిష్టానం తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

**కృతజ్ఞతలు తెలిపిన సింగరేణి మండల కార్యకర్తలు, నాయకులు.**

సింగరేణి మండల పరిధిలోని దుబ్బతండా గ్రామపంచాయతీ మేకల తండా గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన బానోత్ రామ్మూర్తి నాయక్ గత మూడు శతాబ్దాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా అహర్నిశలు పనిచేసే నేడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీ ఎన్నుకోవడం వలన మండల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఎన్ని ఆటుపోటులు ఎదురైనా నమ్ముకున్న పార్టీకి, కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజాసేవ చేస్తూ ఆనాడు కీర్తిశేషులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి అనుసరుడిగా పనిచేశారు. అదే స్ఫూర్తితో నేడు వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ముఖ్య అనుసరుడిగా మండలంలో పనిచేస్తూ ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ, పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజా అభివృద్ధికి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు పార్టీ గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులకు, వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరివేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

- ఉరేసుకుని బ్రిడ్జి పైనుండి దుకడంతో తల నుండి తెగిపడిన మొండెం

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన యన్నం వెంకటరామిరెడ్డి (70) అనే వృద్ధుడు ఆదివారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటరామిరెడ్డి గ్రామంలో తనకున్న మూడు కుంటల ఖాళీ స్థలమును ముగ్గురు వ్యక్తులకు అమ్మినట్లు వారు కొంత నగదును చెల్లించడంతో వారికి భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు, తర్వాత అదే గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు అట్టి స్థలం గ్రామానికి చెందినదని మిగిలిన పైకం తనకు రాకుండా అడ్డుకోవడంతో మనస్థాపం చెంది గ్రామ సమీపంలోని కట్టలేరు బ్రిడ్జి పైనుండి తాడుతో మెడకు ఉరి బిగించుకొని ఒక్కసారిగా పైనుండి కిందకు దూకడంతో అతని బరువుకి మెడ తెగి తల నుండి మొండెం తెగి కింద పడడంతో అక్కడికక్కడే మరణించాడన్నారు. తల మాత్రం తాడుకి వేలాడుతుందన్నారు. విషయం తెలిసిన వెంటనే తాము సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి భార్య ఆదెమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు.

## వేమిరెడ్డి సుధాకర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన ఎర్రుపాలెం మండలానికి చెందిన మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి నీ వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు వారి గృహము లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు , ఈ యొక్క కార్యక్రమంలో, వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల క్రిమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి రాజుపాలెం మాజీ సర్పంచ్ బూసుపల్లి వెంకట రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు రమేష్, శీను అప్ప రెడ్డి , బూసుపల్లి కృష్ణారెడ్డి గారు వెంకటాపురం సోషల్ మీడియా గ్రామ శాఖ అధ్యక్షులు బూసుపల్లి జగన్మోహన్ అయిలూరీ సీతా రెడ్డి అవులూరు శ్రీనివాస్ రెడ్డి , తలపురెడ్డి కృష్ణారెడ్డి ,బొగ్గుల గోపి రెడ్డి ఆవుల అప్పారావు , గవరరాజు రమేష్, గోవాడ నారాయణ తదితరులు పాల్గొన్నారు



## ఆకాశాన్నంటుతున్న చికెన్ ధరలు

- విలవిలలాడుతున్న సామాన్యుడు, దివాలా తీస్తున్న వ్యాపారి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** చికెన్ రేట్లకు రూ. 180 నుండి రూ. 400కి చేరిన ధరగతంలో కిలో చికెన్ సాధారణంగా రూ. 150 నుండి రూ. 180 మధ్య అందుబాటులో ఉండేది. కానీ ప్రస్తుతం మార్కెట్ లో చికెన్ ధర ఏకంగా రూ. 400 కి చేరుకుంది.ఈ అసాధారణ ధరల పెరుగుదల సామాన్య ప్రజల పాలిట భారంగా మారింది. ముఖ్యంగా పండుగలు,పర్వదినాల్లో చికెన్‌తో విందు చేసుకోవడం ఆనవాయితీగా వచ్చే సామాన్యులు, ఇప్పుడు ధర చూసి షాపుల వైపు రావడానికే భయపడుతున్నారు.వ్యాపారం లేక వెలవెలబోతున్న షాపులుధరలు పెరగడంతో చికెన్ షాపుల్లో కొనుగోలుదారులు కరువయ్యారు. కిలో చికెన్ కొనేవారు అర కిలోతో సరిపెట్టుకుంటున్నారు,మరికొందరు అసలు చికెన్ జోలికే వెళ్లడం లేదు. దీనివల్ల కస్టమర్లు లేక రోజంతా షాపులు తెరిచి ఉంచినా అమ్మకాలు జరగడం లేదు.వ్యాపారుల అవస్థలు: షాపు అద్దెలు, కరెంటు బిల్లులు, పనివారి జీతాలు కూడా చెల్లించలేని స్థితికి చికెన్ షాపు యాజమాన్యం చేరుకుంది.దివాలా స్థితి: పెట్టుబడి కూడా వెనక్కి రాకపోవడంతో చాలా మంది వ్యాపారులు తమ వ్యాపారాలను కొనసాగించలేక దివాలా తీసే పరిస్థితిలో ఉన్నారు.అధికారులకు విన్నపంచికెన్ ధరల పెరుగుదల వెనుక ఉన్న కారణాలను (దాణా ధరలు, రవాణా ఖర్చులు లేదా కృత్రిమ కొరత) అధికారులు వెంటనే సమీక్షించాలని చికెన్ షాపుల యాజమాన్యం కోరుతోంది.ధరలను నియంత్రించి, అటు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఇటు నష్టాల్లో ఉన్న వ్యాపారులను ఆదుకోవాలని వారు అధికారులను వేడుకుంటున్నారు.చికెన్ తినడం అనేది ఇప్పుడు సామాన్యుడికి కలగా మారింది. వ్యాపారం లేక మేము రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ధరలను అదుపు చేయాలి.

# లయన్స్ క్లబ్ రీజయన్ మీటింగ్‌లో సేవా అవార్డులు ప్రదానం




**కల్లూరు మార్చి 22: ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణంలో లయన్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ చలువాది నగేష్ ఆధ్వర్యంలో జరిగిన రీజయన్ మీటింగ్‌లో సత్తుపల్లి, వైరా, కల్లూరు, తల్లాడ, ఖమ్మం క్లబ్‌లకు సేవా అవార్డులు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా డిప్యూటీ గవర్నర్ చలువాది నగేష్ మాట్లాడుతూ, కల్లూరు క్లబ్ 41 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలలో ముందుండటం అభినందనీయమని, ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాజేశ్వరరావు, లయన్స్ క్లబ్ గవర్నర్ మదన్ మోహన్, మున్సిపల్ చైర్పర్సన్ దారావత్ మోహన్ నాయక్ ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందద్రావు, లక్కినేని రఘు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇందో జు రమేష్ ప్రధాన కార్యదర్శి కిన్నెర ఆనందరావు కోశాధికారి ధారా శీను ఉపాధ్యక్షులు గంగుల నారాయణ రాయల నాగేశ్వరరావు బ్రదర్స్, 4 జిల్లాల నుంచి వచ్చిన లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు కాపా మురళీకృష్ణ ధారా కృష్ణారావు డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ జోన్ చైర్పర్సన్ జిల్లాలోని పి ఎస్ టి. చారు గుండ్ల అచ్యుతరావు, పసుమర్తి రాంబాబు, గుర్రం పూర్ణయ్య, అనుమోలు వెంకటేశ్వరరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# యువతను ప్రోత్సహించాలి

- 13వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు
- ముఖ్యఅతిథిగా మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** క్రీడలలో యువతకు తగిన ప్రోత్సాహం అవకాశాలు కల్పిస్తే క్రీడా పరంగా దేశానికి వన్నె తేవడంలో కీలక పాత్ర పోషిస్తారని 13వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని తన వార్డులోని క్రీడాకారులకు క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతలో అంచలంచలమైన ప్రతిభ దాగి ఉంటుందని దానికి సరైన నైపుణ్యాభివృద్ధి, శిక్షణలు ప్రభుత్వం కల్పించడం ద్వారా వెలికి తీయవచ్చునన్నారు. ఇలా చేయడం ద్వారా క్రీడలతో పాటు విద్యపై మక్కువ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా యువతకు ప్రోత్సాహం కల్పిస్తే మంచి ఫలితాలు అందుతాయి అన్నారు. దీంతో క్రీడలు , విద్యా, సాంకేతిక రంగాల్లో యువత ఆత్మవిశ్వాసం పెరిగి సమాజ అభివృద్ధికి తోడ్పడతారని అన్నారు . మున్సిపాలిటీ తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువతకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి వారి నైపుణ్యాలు పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

# కీర దోసకాయ జ్యూస్ వల్ల కలిగే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు



**కీర దోసకాయ (Cucumber)** జ్యూస్ వేసవిలో శరీరానికి అద్భుతమైన చల్లదనాన్ని, హైడ్రేషన్‌ను (నీటిశాతం) అందిస్తుంది. ఇది బరువు తగ్గడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, చర్మ సౌందర్యానికి (గ్లోయింగ్ స్కిన్), మరియు అధిక రక్తపోటును (BP) అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఇందు లో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**కీర దోసకాయ జ్యూస్ వల్ల కలిగే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు:**

**హైడ్రేషన్ & చల్లదనం:** కీరదోసలో 96% నీరు ఉంటుంది, ఇది వేసవిలో శరీరాన్ని చల్లబరిచి, డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది.

**బరువు తగ్గుదల:** కేలరీలు చాలా తక్కువగా, నీరు మరియు ఫైబర్ (పీచు) ఎక్కువగా ఉండటం వల్ల, ఇది బరువు తగ్గాలనుకునే వారికి, కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుదల:** దీనిలోని ఫైబర్ మలబద్ధక సమస్యను తగ్గించి, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**చర్మ సౌందర్యం:** ఇది చర్మాన్ని మృదువుగా, తాజాగా ఉంచడమే కాకుండా, మొటిమలను తగ్గించి, చర్మంపై ముడతలను నివారించడంలో సహాయపడుతుంది.BP మరియు కొలెస్ట్రాల్ నియంత్రణ: కీరదోసలోని పొటాషియం రక్తపోటును (BP) నియంత్రించడంలో, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

**విషతుల్యాల తొలగింపు (Detox):** శరీరంలోని మలినాలను, విష రసాయనాలను బయటకు పంపి, కిడ్నీలు ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది.

**నోటి దుర్వాసన తగ్గింపు:** కీరదోస రసం తాగడం వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది మరియు చిగుళ్ళు బలపడతాయి.

**ముఖ్యమైన చిట్కా:** దీని ప్రయోజనాలను పెంచడానికి, జ్యూస్‌లో కొద్దిగా నిమ్మరసం, పుదీనా ఆకులు లేదా అల్లం కలిపి తీసుకోవచ్చు.

# వైభవంగా క్రైస్తవ భక్తులు అల్లిపల్లికి పాదయాత్ర

- క్రీస్తు శ్రమలను స్మరిస్తూ కాలి నడకన రోమన్ క్యాథలిక్ సంఘం





**సత్తుపల్లి మార్చి22(ప్రజా జ్యోతి)** క్రీస్తు శ్రమలను పురస్కరించుకొని,క్రైస్తవ భక్తులు ఫిబ్రవరి నెలలో ప్రారంభించి 40 రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తూ, ప్రపంచమంతా జరుపుకునే గుడ్ ఫ్రైడే క్రీస్తు శ్రమల కాలాన్ని పురస్కరించుకొని దానికి ముందస్తుగా సత్తుపల్లి మౌంట్ కార్మెల్ చర్చ్ ఆధ్వర్యంలో అల్లిపల్లి మరియమాత సన్నిధికి క్రైస్తవ భక్తులు కాలినడకన పాదయాత్ర ఆదివారం నిర్వహించారు. దారి పొడవునా భక్తి గీతాలు ఆలపిస్తూ, జపమాల చదువుతూ కదిలారు. సుమారు 30 కిలోమీటర్లు సాగిన పాదయాత్రలో వృద్ధులు సైతం పాల్గొనడం విశేషం. అల్లిపల్లి కొండపై రెవ ఫాదర్ మనోజ్, రెవ ఫాదర్ మ్యారియో , రెవ ఫాదర్ కృపాచారి, సహాయక గురువులు రెవ ఫాదర్ జార్నేష్ దివ్య బలి పూజ నిర్వహించి భక్తులకు ఆశీర్వాదం అందజేశారు. అనంతరం కిష్టాపురం గ్రామ సంఘస్తులు పాదయాత్ర నిర్వహించి అల్లిపల్లి చేరిన భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రోమన్ క్యాథలిక్ సంఘస్తులు, ఇతర సంఘాల క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# సేవే మానవత్వం సర్పంచ్ శ్రీనివాసరావు



**కల్లూరు మార్చి 22 : ప్రజా జ్యోతి**కల్లూరు మండలం పరిధి యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు మానవతా దృక్పథంతో రెండు కుటుంబాలకు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన నల్లగట్ల రవి తల్లి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, దశదిన కార్యక్రమానికి హాజరై ఆర్థిక సహాయం అందించారు. అలాగే, ప్రమాదవశాత్తు కాలు విరిగిన గద్దల రాజేష్‌ను పరామర్శించి, సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత మాదిరాజు జగన్నాధ రావు విగ్రహావిష్కరణ



**కల్లూరు మార్చి 22 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలం పెద్దకోరుకోండి మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నేత మాదిరాజు జగన్నాధ రావు విగ్రహావిష్కరణ కార్యక్రమం మరియు సంతాప సభ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని, జగన్నాధ రావు సేవలను గుర్తు చేసుకున్నారు. కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.